www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
15 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



- కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం
- ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికిన మహిళలు
- అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం
- మంచి పనులెన్నో చేసాం ఆశీర్వదించండి
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం బిఆర్ఎస్ శ్రేణులు

5



## శేరిలింగంపల్లి లో బీజేపీ జెండా ఎగరేస్తాం

శేరిలింగంపల్లి బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్ ఎన్నికల సమరానికి సిద్ధమయ్యారు. తాజాగా శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గా మారబోయిన రవికుమార్ యాదవ్ పేరు ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తల సంబరాలు అంబరన్నంటాయి.

3



# బ్రతుకుదెరువు లేని తెలంగాణ చేసింద్రు

## ఊరురా బెల్టుషాపులు

- తెలంగాణకు మద్యంతోనే ఆదాయం.
- డబ్బుల సంచులతో బీఆర్ఎస్ వస్తోంది.
- ఓటుకు దావత్ వెయ్యి,రెండు వేలిస్తారు జాగ్రత్త
- షాద్ నగర్ బిజెపి విజయ సంకల్ప సభలో ఈటల రాజేందర్.

**షాద్ నగర్,విశాలభారతి:**

అమరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణను కాస్త అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం బ్రతుకుదెరువు లేని తెలంగాణగా మార్చిందని, తెలంగాణ కొట్లాడి తెచ్చుకున్నదే నీళ్లు,నిధులు,నియామకాల కోసమని అలాంటి తెలంగాణలో అన్నింటి కోసం తిరిగి అందరం పోరాటం చేయాల్సివస్తుందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ విమర్శించారు. షాద్ నగర్ పట్టణంలో మంగళవారం బిజెపి అభ్యర్థి అందె బాబయ్యకు మద్దతుగా

..మిగతా |2| లో

## ధరణి తీసేస్తే దళారుల రాజ్యమే

కేసీఆర్

ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ ప్రజాశీర్వాద సభ



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
ధరణిని తీసేస్తే దళారుల రాజ్యం వస్తుందని, ధరణితో భూములపై అధికారాన్ని రైతులకిచ్చామని స్పష్టం చేశారు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్. ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ ప్రజాశీర్వాద సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కేసీఆర్ హాజరయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఓటు వేసి మరోసారి గెలిపించాలని కేసీఆర్ సూచించారు. భూములపై హక్కులను మార్చే అధికారం ఏ సీఎంకు లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధమని, ఎవరి చేతిలో రాష్ట్రం ఉంటే బాగుంటుందో ప్రజలు ఆలోచించాలని, అన్ని

..మిగతా |2| లో



## సదర్ ఉత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ గాంధీ

దీపావళి పండుగను పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు.

2



## మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

- అసోసియేషన్ మీటింగ్స్ కోసం స్థలం కేటాయింపు

మెకానిక్స్ అంటేనే శ్రమజీవులు అని, వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ఎల్బీనగర్ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు.

6

## బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వడ్డెరులు అణచివేయబడ్డారు



- వడ్డెర సంఘం ఆత్మీయ సమావేశంలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్
- కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం బీజేపీ కి సంపూర్ణ మద్దతు

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం బిజెపి కార్యాలయంలో కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం సమావేశంలో బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వడ్డెరులు అణచివేయబడ్డారు. రెండు సార్లు

..మిగతా |2| లో



## బీఆర్ఎస్ కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టే

### కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్

**కూకట్పల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్తి బండి రమేష్ రామాలయం లో పూజలు చేసి వెంకట్రావు నగర్, శేషాద్రి నగర్, ప్రకాష్ నగర్, సాయిబాబా నగర్ లలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టే ముక్కల వెంకటేశ్వరావు లతో ప్రచారం చేశారు సోనియాగాంధీ అందించిన ఆరు గ్యారంటీల పథకాలను పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వివరించారు అలాగే వారు మాట్లాడుతూ BRS కు ఓటు వేస్తే బీజేపీ కీ వేసినట్లే అవుతుంది కాబట్టి వీళ్ళు ఉమ్మడి ఓట్ల దొంగల ముఠా, ప్రజలు వేసిన ఓటును దొంగ ఈవీఎంల ద్వారా మీ ఓటు దోచుకునే ముఠా ఈ సారీ మీరు మీ ఓటు ను జాగ్రత్తగా వేసుకోవాలి ప్రగతి భవన్ ఖాళీ చేయమని కోర్టు

..మిగతా |3| లో




# బ్రతుకుదెరువు లేని తెలంగాణ చేసింద్రు

- ఊరురా బెల్టుషాపులు
- తెలంగాణకు మద్యంతోనే ఆదాయం.
- డబ్బుల సంచులతో బీఆర్ఎస్ వస్తోంది.
- ఓటుకు దావత్ వెయ్యి,రెండు వేలిస్తారు జాగ్రత్త
- షాద్ నగర్ బిజెపి విజయ సంకల్ప సభలో ఈటల రాజేందర్.

**షాద్ నగర్,విశాలభారతి:** అమరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణను కాస్త అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం బ్రతుకుదెరువు లేని తెలంగాణగా మార్చిందని, తెలంగాణ కొట్లాడి తెచ్చుకున్నదే నీళ్లు,నిధులు,నియామకాల కోసమని అలాంటి తెలంగాణలో అన్నింటి కోసం తిరిగి అందరం పోరాటం చేయాల్సివస్తుందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ విమర్శించారు. షాద్ నగర్ పట్టణంలో మంగళవారం బిజెపి అభ్యర్థి అందె బాబయ్యకు మద్దతుగా నిర్వహించిన విజయ సంకల్ప సభకు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మద్యం ఏరులై పారుతోందని,రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ప్రధాన ఆదాయవనరుగా మద్యం అమ్మకాలను మార్చారని,ఊరురా బెల్టుషాపులతో రాష్ట్రాన్ని కాస్తా తాగుబోతుల తెలంగాణగా మార్చింద్రని విమర్శించారు.కొన్ని వేల కోట్ల రూపాయలు మద్యం ద్వారా ఆదాయాన్ని సేకరిస్తు ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్నారని, అన్నారు. గ్రామాల్లో బెల్టు షాపుల వ్యవహారంతో మహిళలు పుస్తెలతాడు అమ్ముకునే స్థాయికి దిగజార్చారని తెలిపారు. బంగారు తెలంగాణ కాస్త తాగుబోతుల తెలంగాణగా మారిందని, కేవలం బార్ లైసెన్సుల ద్వారా 11వేల కోట్ల నుంచి 40 వేల కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకున్నారని అన్నారు . దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ ఫలాలకు నిధులు మద్యం ద్వారా సేకరిస్తున్నారని ఘాటుగా విమర్శించారు.

తెలంగాణ ఉద్యమంలో 20 ఏళ్లపాటు ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట నడిచానని పాలమూరు జిల్లాలో ఉద్యమ సమయంలో ఇక్కడి జైల్లో గడిపానని ఈ ప్రాంత అనుభవాలను ఈటల నెమరువేసుకున్నారు. తనపై నిందలు మోపి టిఆర్ఎస్ పార్టీ నుండి బయటికి పంపించారని, తాను వెళుతున్న సమయంలో తన వెంట బిజెపి అభ్యర్థి అందెబాబయ్య ఆ రోజున నా వెంట నడిచి వచ్చారని గుర్తు చేసుకున్నారు. అందెబాబయ్యకు కేసీఆర్ పదవులు ఆశచూపిన నిరాకరించి తన వెంట వచ్చారని అన్నారు.మంచి వ్యక్తి, మృధుస్వభావి అయిన బాబన్నను అత్యధిక మెజార్టీ తో గెలిపించుకోవాలని కోరారు.

**ఎన్నికల్లో డబ్బుల సంచులతో వచ్చే వారిని నమ్మకండి.**

ఎన్నికల్లో అధికార పార్టీ డబ్బుల సంచులు పట్టుకొని ప్రజాక్షేత్రంలో దిగబోతున్నారని వారి డబ్బులకు, బీరు, బిర్యానీలకు ప్రజలు అమ్ముడుపోవద్దని ఓటు అనే ఆయుధంతో ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని ఈటల రాజేందర్ ప్రజలను కోరారు. ప్రజా స్వామ్యంలో అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలేనని,మన బ్రతుకులు మారాలంటే ఓటు అనే ఆయుధంతో మంచివారిని గెలిపించాలని




కోరారు.అధికార పార్టీ నాయకులు పంచే వెయ్యి 2వేలకు, బిర్యానీలకు అమ్ముడు పోకూడదని హితవు పలికారు.అదేవిధంగా భారతీయ జనతా పార్టీ బీసీలను గౌరవించి ముఖ్యమంత్రి పదవిని కేటాయిస్తే రాహుల్ గాంధీ బీసీల ఆత్మగౌరవం దెబ్బతినేలా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వల్ల ఈ రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదని అన్నారు. రాహుల్ గాంధీ అనవసరంగా కాలాయాపన చేస్తున్నాడని ఆయన వల్ల రాష్ట్రానికి లాభం జరిగేది ఏమీలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్కనరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ టంగుటూరి విజయకుమార్,అంచె రాములు,దేపల్లి అశోక్ గౌడ్,కమ్మరి భూపాలాచారి,చెంది మహేందర్ రెడ్డి, పాతపల్లి కృష్ణారెడ్డి,కురుమయ్య,చెట్ల వెంకటేష్, ప్యాట అశోక్, వంశీకృష్ణ,మోటె శ్రీనివాస్, రఘురామ్ గౌడ్,శ్రీధర్ వర్మ,అందె రాజు తదితరులు పాల్గొన్నారు.



# ధరణి తీసేస్తే దళారుల రాజ్యమే

**కేసీఆర్**

**ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ ప్రజాశీర్వాద సభ**



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ధరణిని తీసేస్తే దళారుల రాజ్యం వస్తుందని, ధరణితో భూములపై అధికారాన్ని రైతులకిచ్చామని స్పష్టం చేశారు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్. ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ ప్రజాశీర్వాద సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కేసీఆర్ హాజరయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఓటు వేసి మరోసారి గెలిపించాలని కేసీఆర్ సూచించారు. భూములపై హక్కులను మార్చే అధికారం ఏ సీఎంకు లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధమని, ఎవరి చేతిలో రాష్ట్రం ఉంటే బాగుంటుందో ప్రజలు ఆలోచించాలని, అన్ని పార్టీల అభ్యర్థుల గురించి తెలుసుకొని ఓటు వేయాలని కేసీఆర్ సూచించారు. ఎన్నికల్లో అభ్యర్థులు కాదు..ప్రజలు గెలవాలన్నారు కేసీఆర్. దేశంలో వందల్లో ఉన్న పెన్షన్లను, వేలల్లో తీసుకెళ్లిన ఘనత బీఆర్ఎస్‌దన్నారు. తిరిగి అధికారంలోకి రాగానే పెన్షన్లు పెంచుతామన్నారు. తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. తెలంగాణ హక్కుల కోసమే బీఆర్ఎస్ పుట్టిందన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, ధరణిని తీసేస్తే దళారుల రాజ్యం వస్తుందని, ధరణి పోర్టల్ తీసేస్తే రైతుబంధు ఎలా వస్తుందని కేసీఆర్ ప్రశ్నించారు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని మోదీ ఆదేశించారని, రైతుల మోటార్లకు మీటర్లు పెట్టొద్దని తాను చెప్పినట్లు కేసీఆర్ అన్నారు. మీటర్లు పెట్టకపోవడంతో తెలంగాణకు రావాల్సిన నిధులను మోదీ ఆపేశారన్నారు. తెలంగాణకు కేంద్రం ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదని, ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వని మోదీకి ఒక్క ఓటు కూడా వేయొద్దని పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలో చెరువులోకి నీరు రావాలని 36 కిలోమీటర్ల మేర నాలాను అభివృద్ధి చేస్తే చెరువులోకి నీరు వచ్చిందన్నారు. త్వరలోనే శివన్నగూడ రిజర్వాయర్ ద్వారా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల్లోని సాగునీరందిస్తామన్నారు. ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్న ఫాక్స్ కాన్ కంపెనీ ద్వారా రానున్న రోజుల్లో లక్ష మందికి ఉద్యోగాలు రానున్నాయన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆశీర్వాదం వల్ల ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని 2 వేల 931 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. బొంగ్లూరు వరకు మెట్రో లైన్ పొడిగింపు, జాపాలలో 200 ఎకరాలలో ఐటీఐ, పీజీ కళాశాలలు ఏర్పాటు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశవరావు, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జెడ్పీ చైర్మన్ తీగల అనిత రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సత్తు వెంకట రమణారెడ్డి, రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వడ్డెరులు అణచివేయబడ్డారు




- వడ్డెర సంఘం ఆత్మీయ సమావేశంలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్
- కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం బీజేపీ కి సంపూర్ణ మద్దతు

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం బిజెపి కార్యాలయంలో కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం సమావేశంలో బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వడ్డెరులు అణచివేయబడ్డారు. రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీ ఓట్లేయించుకొని.. మోసం చేసింది. గతంలో తాను వడ్డెరులకు జగద్గిరిగుట్ట లో 15 ఎకరాల స్థలం కేటాయించి, ఇండ్ల పట్టాలు ఇప్పించినా నేను గెలిచాక ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నాదనీ అన్నారు. వడ్డెరులకు ప్రత్యేక భవనంతో పాటు స్థలాన్ని కేటాయిస్తా. తాను ఎమ్మెల్యే గా ఉన్నపుడు మీకు అండగా ఉన్నా... నన్ను ఈ ఎన్నికల్లో గెలిపించండి పేర్కొన్నారు. మీకు సేవ చేస్కుంటా గతంలో ఇండ్ల పట్టాలు.. ఇండ్లు, అంగన్ వాడి టీచర్లు, ఆయాలు, రేషన్ డీలర్లు, రేషన్ కార్డులు ఇప్పించిన ఘనత నాది.. మీకోసం కష్టపడే బిడ్డగా తనకు అవకాశం ఇవ్వండి.. అంటూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంచార జాతుల కమిషన్ జాతీయ సభ్యులు తుర్క నరసింహ, వడ్డెర సంఘం సభ్యులు తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీలో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాచకొండ కుమార్

**కుత్బుల్లాపూర్, విశాల భారతి:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకుడు ఓరుగంటి అఖిల్ సాయి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాచకొండ కుమార్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి కూన శ్రీశైలం గౌడ్ తోనే సాధ్యమని భావించి, బీజేపీ లో చేరుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జయంత్ కుమార్, బిక్షపతి, గోపి, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ గౌడ్, వెంకటేశ్వరరావు, వాసు, రజిత తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి లో బిజెపి జెండా ఎగరేస్తాం

**బిజెపి ప్రచార రథాలను ప్రారంభించిన మినిరత్నం నాయుడు**



**శేరిలింగంపల్లి విశాల భారతి:** శేరిలింగంపల్లి బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్ ఎన్నికల సమరానికి సిద్ధమయ్యారు. తాజాగా శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మారబోయిన రవికుమార్ యాదవ్ పేరు ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తల సంబరాలు అంబరన్నంటాయి.ఎన్నికల్లో పోటీ చేయబోతున్న రవికుమార్ యాదవ్ తన ప్రచార రథాలను ఆ పార్టీ ఇంచార్జి మునిరత్నం నాయుడు, మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మసీద్ బండ లో ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయ దుందిభి మోగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓటర్లను కలిసి అవినీతి కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజల్లో ఎండగడుతూ ప్రజల మద్దతతో శేరిలింగంపల్లి లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నాగభూషణం స్వగృహంలో గోవర్ధన పూజ

**భువనగిరి విశాల భారతి:** పట్టణంలోని పసుపు నూరి నాగభూషణం గారి గృహములో గోవర్ధన పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా ఈ శబ్దలతో అన్ని రకాల ప్రసాదాల నైవేద్యంతో అలంకరణ నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొనడం జరిగింది.








# బీఆర్ఎస్ కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టే

**కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్**

**కూకట్పల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్తి బండి రమేష్ రామాలయం లో పూజలు చేసి వెంకట్రావు నగర్, శేషాద్రి నగర్, ప్రకాష్ నగర్, సాయిబాబా నగర్ లలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం,సీనియర్ నాయకులు గొట్టే ముక్కల వెంకటేశ్వరావు లతో ప్రచారం చేశారు సోనియాగాంధీ అందించిన ఆరు గ్యారంటీల పథకాలను పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వివరించారు అలాగే వారు మాట్లాడుతూ BRS కు ఓటు వేస్తే బీజేపీ కీ వేసినట్లే అవుతుంది కాబట్టి వీళ్ళు ఉమ్మడి ఓట్ల దొంగల ముఠా, ప్రజలు వేసిన ఓటును దొంగ ఈవీఎంల ద్వారా మీ ఓటు దోచుకునే ముఠా ఈ సారీ మీరు మీ ఓటు ను జాగ్రత్తగా వేసుకోవాలి ప్రగతి భవన్ ఖాళీ చేయమని కోర్టు ఆదేశాలు జరిచేసింది అయినా ఇంకా ప్రగతి భవన్ ఖాళీ చేయలేదు ప్రజలందరూ డిసెంబర్ 3 వ తారీఖున వస్తున్నారు మెడలు వంచి బయటకు పంపడానికి తట్టా బుట్ట సర్దుకొని ఉండండి కేసిర్ మా సోనియాగాంధీ మీ కుటుంబ ఆడవారికి కూడా ఉచితంగా ఆర్ టీ సి ప్రయాణం చేయవచ్చు కేసిర్,అలాగే మీరు ఈ పదేండ్లు తిన్నది అంతా కక్కిస్తారు మీరు జైలుకు పోతే మీ ఆడవారికి గృహ లక్ష్మీ పథకం క్రింద దరఖాస్తు చేసుకోవచ్చు అప్పుడు ప్రతినెలా 2500/రూపాయలు మీ అకౌంట్లో వేస్తారు, చావునోట్లో తలపెట్టి తెలంగాణ కొరకు ఉద్యమం చేసిన అన్నావు వాస్తవంగా ఉద్యమం చేసిన ఉద్యమకారులని మీ బిఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పెట్టింది మా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఉద్యమ కారులకు 250 చ. గ ఇంటి స్థలం ఇస్తాము ఇల్లు కట్టుకొనుటకు 5 లక్షల రూపాయలను ఇస్తాము అని అన్నారు నువ్వు పదేండ్లు సామాన్య ప్రజలలో బ్రతుకుతుంటే వారి సాధక బాధలు ఎలా ఉన్నాయో నీకు తెలుస్తుంది అన్నీ రాజబోగాలు అనుభవిస్తు ఫాంహౌస్ కి వెళ్లి పంటవ్, మా ఆరు గ్యారెంటీ పథకాలే మా విజయనికి పునాదులు అని అన్నారు మీరు ఇచ్చే లిక్కర్,డబ్బులకు ఎవ్వరు బానిసలూ కారు జాగ్రత్త BRS+BJP రెండు ఒక్కట్టే అని ప్రజలకు మీ చీకటి ఒప్పందం గురించి తెలిసిపోయింది అని అన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వేణు, గుడేపు నాగరాజు, సునీల్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గోవింద్ గౌడ్, నాగరాజు, యశ్వంత్, వంశీ, జ్యోతి, దుర్గాదేవి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాలుగోన్నారు

# నాయి బ్రాహ్మణుల ఓటు మల్లారెడ్డీకే

- అండగా ఉంటామని తీర్మానాలు
- సమావేశంలో పాల్గొన్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి




**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి మండలం నాయి బ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి పూర్తి మద్దతుగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. తమ ఓట్లన్నీ మూకుమ్మడిగా మల్లారెడ్డికే వేస్తామని ప్రమాణ పూర్వకంగా తీర్మానం చేశారని పిర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పాలనలోనే తమకు అన్ని విధాలా న్యాయం జరిగిందని, మల్లారెడ్డి నాయకత్వంలోనే మేడ్చల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతిపథంలో పయనిస్తోందని నాయి బ్రహ్మణులు వెల్లడించారు. ఈ సమావేశంలో నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్, అధ్యక్షులు రాయగిరి యాదగిరి, ప్రధాన కార్యదర్శి పయ్యావుల వీరాస్వామి తో పాటు కుల పెద్దలు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గత పాలకుల చేతిలో రాష్టం దోపిడికి గురైంది

- ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
- ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్

**మేడ్చల్ విశాలభారతి:** భారత చైతన్య యువజన పార్టీ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ గడపగడపకు మీ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మేడ్చల్ మండలంలోని పలు గ్రామలో ప్రతి ఇంటింటికి బి.సి.వై పార్టీ"కార్యక్రమంలో భాగంగా బండమదారం, శ్రీరంగవరం, కోనాయిపల్లి, మైసిరెడ్డిపల్లి, నూతనకల్,మేడ్చల్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రచారంలో ప్రతి గ్రామంలో ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ కి ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలుకడం జరిగిందని. ప్రచారం అనంతరం ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ మీ ఓట్ల ద్వారా పదవులు పొందిన నాయకులందరు పదవులను పొంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతారనుకుంటే వారి ఆస్తులను పెంచుకుని వైద్యం, విద్య పేరుమీద సహాయం చేస్తున్నట్లు నటిస్తూఆస్తులను పెంచుకున్నారు తప్ప ప్రజలకు ఏమీ చేయలేదని ఈసారి మళ్లీ మోసపోయి ఓట్లు వేయవద్దని ఐదు సంవత్సరాల జీవితం వృధా చేసుకోవద్దనీ,నాకు ఒక్క అవకాశం ఇస్తే బడుగు బలహీన వర్గాల జీవితాలలో మార్పు తీసుకురావడం కోసం మీ సేవ చేయటం కోసమే మీ దగ్గరకు వచ్చానని నన్ను గెలిపించుకుంటే
మేడ్చల్ జిల్లాను అభివృద్ధి చేసి ఈ రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా మారుస్తానీ తెలియజేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే కావడానికి మొదటి అడుగు నామినేషన్ పరిశీలన విజయవంత మైందని సంతోషం వ్యక్తం చేశారు. ఇక మిగిలింది మీరందరు ఓట్లేసి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఈ ప్రచారంలో రాష్ట్ర నాయకులు అంజి యాదవ్, వెంకట్ యాదవ్ , కుమార్, మమ్మద్ పాషా, సరస్వతి, సాయి, పవన్ యాదవ్, అంజి ముదిరాజ్, క్రిష్ణ,బాలు ముదిరాజ్ వెంకట్ స్వామి మరియు బి.సి.వై పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పార్టీ కోసం పనిచేసే వారికి అవకాశాలు కల్పిస్తాం

- మంత్రి మల్లారెడ్డి
- బీఆర్ఎస్ పార్టీలోనే బిసిలకు తగిన గుర్తింపు లభిస్తుంది
- కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ



**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డుకు చెందిన కౌడే వెంకటేష్ మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా కౌడే వెంకటేష్ కురుమకి నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి చామకుర మల్లారెడ్డి మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాసురాది భాస్కర్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బ రామస్వామి ముదిరాజ్, మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శానాల విష్ణు చారి, మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు మండల రవి కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌడే నాగేందర్ కురుమ, పెంజర్ల భాస్కర్ యాదవ్, ఉద్దెమర్రి రాజు, నాచారం బాల మల్లేష్, కౌడే శ్రీశైలం, నాచారం మహేష్, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు, తెలంగాణ ఉద్యమ కారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణవాడి లో వాణిపెంచిన కోట నీలిమ

## వరద ముంపు నివారణకు నిదులిస్తాం

**సనత్ నగర్,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బ్రాహ్మణవాడి ప్రాంతంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ గారు అన్నారు. బ్రాహ్మణవాడిలో వరదలు వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ స్థానికులకు అండగా నిలిచిందని ప్రకటించారు. బేగంపేట్ డివిజన్లోని బ్రాహ్మణవాడిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ... బ్రాహ్మణవాడి నాలా సమస్య ఎన్ని సంవత్సరాలు అయినా ఎందుకు పరిష్కారం రాలేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బస్తీ సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్న నాయకులను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కచ్చితంగా చేరుతాయని ప్రకటించారు.







# సదర్ ఉత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ గాంధీ

**శేరిలింగంపల్లివిశాల భారతి :** దీపావళి పండుగను పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సదర్ పండుగ ఉత్సవాల్లో భాగంగా నగరంలోని యాదవ సోదరుల సంస్కృతి సాంప్రదాయాలు దున్నపోతుల విన్యాసాలు ప్రత్యేకంగా ఆకర్షిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ బీఆర్ఆస్ పార్టీ నాయకులు రాజు యాదవ్, సహదేవ్, ప్రసాద్ , చింతకింది రవీందర్ ,మల్లేష్ యాదవ్, మల్లేష్ ,శ్రవణ్ యాదవ్ ,రాజు యాదవ్ ,సాయి ,సుబ్బు పాల్గొన్నారు.





# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు దుస్తుల పంపిణి

**మేడ్చల్ విశాలభారతి:** నిరుపేదలకు ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కొంపల్లి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కె.సుమన్ అన్నారు.గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో రోటరీ క్లబ్,సేవ భారతి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పెట్ బషీరాబాద్ ఎస్ఐ ప్రవీణ్,మున్సిపల్ కమిషనర్ వేముల రాములు హాజరై రోటరీ క్లబ్ నిర్వాహకులను అభినందించారు. అనంతరం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సుమన్ మాట్లాడుతూ తాము సంపాదించిన దానితో తృప్తి చెందకుండా ప్రతిఒక్కరు తమ వంతుగా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ఆయన తెలిపారు. కుటుంబం పెద్దను కొల్పుయిన చిన్నారులను మా వంతుగా ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రెటరీ రాహుల్, సభ్యులు పరగ్ షా, ఆర్కె గుప్త, సురోష్, జనాథ్, జ్యోతి, శ్వేతా, రమేష్,సేవ భారతి ప్రముఖ్ బట్టికడి హనుమంతరావు, ముక్కిడిగాళ్ళ మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెద్దాం

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేష్

**షాద్ నగర్,విశాలభారతి:** ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెద్దామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం అన్నారు. మంగళవారం కేశంపేట మండలపరిధి లోని భోధునంపల్లి,లేమామిడి,తుర్కలపల్లి,గాంధీ శంకర్ పల్లి,నిర్ధవెల్లి,శ్యాంరావుతాండ గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పెద్దలు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. రెండు సార్లు అధికారం ఇస్తే ప్రజా సమస్యలు పట్టని బిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్తాలని కోరారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్ రెడ్డి, తాండ్ర శ్రావణ్ రెడ్డి,వై.గిరియాదవ్,చెదురువెల్లి భాస్కర్ గౌడ్,రూప్లానాయక్, బాలాజీ, పాండు,బాలకృష్ణయ్య, నరసింహ,యాదయ్య, ఆంజనేయులు,మల్లయ్యలతో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆరు నూరైనా గ్యారంటీ పథకాలు అమలు చేస్తం

**ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్**

**ఎల్బీనగర్ , విశాల భారతి:** ఆరు నూరైనా.. కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లను అమలు చేస్తామని కాంగ్రెస్‌ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీగౌడ్‌స్పష్టం చేశారు. మంగళవారం కొత్తపేట డివిజన్ లో రాజీవ్ గాంధీ నగర్ మసీదు నుంచి ప్రారంభమైన మధుయాష్కీగౌడ్‌ఎన్నికల ప్రచారం.. శ్రీనివాస కాలనీ, ఆర్టీసీ కాలనీ మీదుగా శివాలయం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ మాట్లాడుతూ, తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి, పార్టీ మారిన దొంగను, ఫిరాయింపు దారుడిని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని అన్నారు. ఈ పాదయాత్రకు అతిథిగా ఏఐసీసీ అధికార ప్రతినిధి షమా మహమ్మద్ హాజరయ్యారు. గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని మధుయాష్కీ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ పార్టీ విధ్వంసం సృష్టిస్తుందని మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు. అనంతరం నాగోల్ డివిజన్‌లో రాక్ టౌన్ కాలనీలో డా.శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మధుయాష్కీ గౌడ్‌ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మ యుద్ధంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తెలుపడం ఆనందంగా ఉందన్నారు. అయినప్పటికీ ఆఖరి ఓటు పడే వరకు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, వజీర్ ప్రకాశ్, డివిజన్ ప్రెసిడెంట్ మంజుల రెడ్డి, కృపాకర్ రెడ్డి, చెరుకు చిరంజీవి గౌడ్, డా.సత్విన్,శైలజ రెడ్డి,టిజెఎస్ పల్లె వినయ్, రంగారెడ్డి, సిపిఐ బొడ్డుపల్లి కృష్ణ, రాము గౌడ్ రాక్ హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, జయప్రకాశ్‌సేటు, అడ్వకేట్ వెంకట్ గౌడ్, ఉపేందర్, నర్సింహ గౌడ్, సురేందర్ రెడ్డి,శేషయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మన్సూరాబాద్ డివిజన్ బూత్ స్థాయి సమావేశంలో కార్యకర్తలకు మధుయాష్కీగౌడ్ దిశానిర్దేశం చేశారు.

# 'ఆరోగ్యశ్రీ' ని గాలికి వదిలేసిన ప్రభుత్వం

- **ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి**
- **బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని పిలుపు**

**ఎల్బీనగర్, విశాల భారతి:** విద్య, వైద్యం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాల్సిన ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎల్బీనగర్‌బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన చైతన్యపురిలో కార్పొరేటర్‌రంగ నర్సింహ్మ గుప్తాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యంపై ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సామ మండిపడ్డారు. మోసపూరితమైన ఆలోచనతో నెరవేర్చలేని వాగ్దానాలతో



ఎల్బీనగర్ ప్రజలను మోసం చేస్తున్నారని.. ఇది ఎక్కువ కాలం సాగదని సామ రంగారెడ్డి హెచ్చరించారు. సంక్షేమం, అభివృద్ధి పేదల చెంతకు చేరాలంటే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని..ఎల్బీనగర్‌లో తనని గెలిపించాలని ప్రజలను కోరారు.

# బౌరంపేట్ లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**కుత్బుల్లాపూర్, విశాల భారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోలన్ హనుమంత్ రెడ్డి గెలుపుకు మద్దతుగా గెలుపుకు భారీగా ప్రచారం నిర్ణయించిన బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాది రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషర్ మెన్ కాంగ్రెస్ చైర్మన్ పొంచి మహేష్‌దుండిగల్ మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ అరకల విజయ్ గౌడ్ దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ చైర్మన్ చింతకింది సురేష్, నర్సారెడ్డి గారి బాల్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైండ్ల దయానంద్ మిద్దెల



సీతారాం రెడ్డి మరియు ముఖ్య నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.





# కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం

- **ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికిన మహిళలు**
- **అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం**
- **మంచి పనులెన్నో చేసాం ఆశీర్వదించండి**
- **ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం బిఆర్ఎస్ శ్రేణులు**



**శేరిలింగంపల్లి విశాల భారతి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలిలోని రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి డివిజన్ కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్ సాయి బాబా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరేకాపూడి గాంధీతో కలిసి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి,గోపనపల్లి వీకర్ సెక్షన్,కాలనీలలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు .ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్,కేటీఆర్ ల సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు చెప్పారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగాఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు,రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం, అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు.కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు.ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డు దారులందరికీ సన్నబియ్యం,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో సీఎం కేసిఆర్ దూర దృష్టితో మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినదని తెలిపారు.

ఎస్ఆర్డిపి లో భాగంగా 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయ్యాయని, మరొకటి పురోగతిలో ఉందని వెల్లడించారు.ప్రత్యమ్నాయ రోడ్లు,ఫ్లై ఓవర్లు,అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేశామన్నారు.అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
06
బుధవారం, 15 నవంబర్ 2023
హైదరాబాద్





# మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

- అసోసియేషన్ మీటింగ్స్ కోసం స్థలం కేటాయింపు
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

**ఎల్బీనగర్, విశాల భారతి:** మెకానిక్స్ అంటేనే శ్రమజీవులు అని, వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ఎల్బీనగర్ఎమ్మెల్యే, బీఆర్ఎస్అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎల్బీనగర్నియోజకవర్గంలోని చింతలకుంట పల్లవి గార్డెన్స్ లో నియోజకవర్గ టూ వీలర్స్ మెకానిక్స్, ఆటో మొబైల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనానికి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా మాట్లాడిన అసోసియేషన్ మెంబర్లు సుధీర్ రెడ్డికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సుధీర్‌రెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు. ఎల్బీనగర్నియోజకవర్గ అభివృద్ధి సుధీర్‌రెడ్డితోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే నియోజకవర్గాన్ని ట్రాఫిక్ ఫ్రీ సిగ్నల్ గా సుధీర్‌రెడ్డి తీర్చిద్దారని గుర్తు చేశారు. అలాగే పలు సమస్యలను ప్రస్తావిస్తూ అర్హులైన నిరుపేద మెకానిక్ వారికి డబుల్‌బెడ్ రూమ్స్ ఇప్పించాలని కోరారు. అలాగే కస్టమర్‌వెహికల్స్‌ట్రయల్ కోసం వెళ్లే టైమ్‌లో ట్రాఫిక్ పోలీసులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.. ట్రాఫిక్ పోలీసులకు కూడా పలు సూచనలు ఇవ్వాలని కోరారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మెకానిక్స్ అసోసియేషన్ మీటింగ్ కోసం స్థలం కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అశోక్ కుమార్, జనరల్ సెక్రటరీ నరేందర్ యాదవ్, జగన్ గౌడ్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ నియోజకవర్గ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**బంజారా కాలనీలో బీఆర్ఎస్‌లో చేరిన 100 మంది యువకులు**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ, చుట్టు పక్కల కాలనీకి చెందిన ఇతర యువకులు, మహిళలు సుమారుగా 100 మంది మంగళవారం స్థానిక బీఆర్ఎస్‌యూత్‌లీడర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. సుధీర్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన వారు మాట్లాడుతూ మా మద్దతు సుధీర్ రెడ్డికి తప్పకుండా ఉంటుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని సుధీర్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షాలకు స్థానం లేదని తెలిపారు. ఇతర పార్టీల వారి మాటలు నమ్మి మోసపోవొద్దు అని తెలిపారు. సంక్షేమం,అభివృద్ధికి పట్టం కట్టాలి అని తెలిపారు. ప్రజల మద్దతు బీఆర్ఎస్‌పార్టీకే అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, నియోజకవర్గ అభివృద్ధికి మీ తోడ్పాటు అందించాలని సుధీర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చెన్నగొని శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, మల్లేశ్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్ అహంకారాన్ని దించేస్తం

- మునుగోడు పార్టీలు రాజగోపాల్ రెడ్డి పేరెత్తితేనే వణుకుతున్నయ్
- కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు, విశాల భారతి:**
సీఎం కేసీఆర్, కేటీఆర్ అహంకారాన్ని ఈ ఎన్నికల్లో దించేస్తామని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మండలం కు ప్రజా దీవెన సభను ఏర్పాటు చేశారు. భారీ సంఖ్యలో జనాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 ఏళ్లు కొట్లాడి, ఎంతో మంది ఆత్మ బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆత్మగౌరవం లేదని మండి పడ్డాడు. తెలంగాణలో ఇప్పుడు జరిగే ఎన్నికలు ఆత్మ గౌరవ ఉద్యమం కోసం, కేసీఆర్‌పై ఉద్యమం చేయడానికి బీజేపీ వాళ్ల మాటల నమ్మి నా పదవి త్యాగం చేసి పోరాటం చేశాను. ఉప ఎన్నిక తర్వాత మద్యం కుంభకోణం కేసులో కవితని అరెస్ట్ చేయకపోవడం తో బిజెపి, టిఆర్ఎస్ ఒక్కటేనని అని అర్థమైంది . నల్గొండ జిల్లాలోని బీఆర్ఎస్ లీడర్లకు నేను కాంగ్రెస్ లోకి వచ్చాను అంటేనే గజ గజ వణుకుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఒక్క బిఆర్ఎస్ అభ్యర్థిని కూడా అసెంబ్లీ గేటును తాకనీయం అని అన్నాడు. పది సంవత్సరాలుగా పరిపాలన చేస్తున్న కేసీఆర్ కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. తెలంగాణకు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ మోసం చేశాడు.డబల్ బెడ్ రూమ్ ఇస్తానని ఇంటికొక ఉద్యోగం ఇస్తానని మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేశాడు. తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ పార్టీకి నష్టం అని తెలిసిన సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలి. ఎమ్మెల్యే గా నియోజకవర్గ అభివృద్ధి కోసం అసెంబ్లీలో ఎన్నిసార్లు మాట్లాడిన స్పందించని కేసీఆర్ నా రాజునామాతో మునుగోడు ప్రజల కాల దగ్గరికి వచ్చి అభివృద్ధి చేశాడు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేసింది .ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తుంది, ఇంటి స్థలం ఉన్న పేదలకు ఐదు లక్షల రూపాయలు,ఆసర పింఛన్ 2000 నుండి 4వేలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం లాంటి మరెన్నో పథకాలు పెట్టింది.లక్షల కోట్లు దోచుకుంటున్న కేసీఆర్ గురించి చెప్పాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం ఒక తాటి మీదికి రావాల్సిన అవసరం ఉందని అన్నాడు. ఒకసారి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత సిద్దిపేట, సిరిసిల్లకు దీటుగా అభివృద్ధి చేసి చూపిస్తా.

# ఆరు నూరైనా కాంగ్రెస్‌పార్టీదే అధికారం



- మాజీ ఎమ్మెల్యే, నకిరేకల్ అభ్యర్థి వేముల వీరేశం
- రామన్నపేట మండలంలో ఎన్నికల ప్రచారం

**రామన్నపేట, విశాల భారతి:** రాబోయే ఎన్నికల్లో ఆరు నూరైనా కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచి అధికారంలోకి వస్తుందని నకిరేకల్‌మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. మంగళవారం రామన్నపేట మండలం సర్నేనిగుడెం, వెల్లంకి, నిధాన్ పల్లి గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయని, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ అబద్ధపు హామీలను గుప్పిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్‌ప్రభుత్వం గత పదేండ్ల కాలంలో దాచుకోవడం దోచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది, నీళ్లు , నిధులు నియామకాల్లో అన్యాయం జరుగుతుందని పోరాడి తెలంగాణ సాధించుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలని మోసం చేస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రతి పేదవాడికి ఆదుకుంటామని అన్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ లోన్లు వచ్చేవి కానీ అన్నిటినీ బీఆర్ఎస్ సర్కారు పాతరేసింది. ఇండ్లు లేని పేదలకి ఇండ్లు అందజేస్తుందనీ అన్నారు. ఏకకాలంలో 2లక్షల రూ.లని మాఫీ చేస్తుందని,కౌలు రైతులకు కూడా రైతు బంధుని అమలు చేస్తుందన్నారు.పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ పనులు నేనే ప్రారంభించిన పూర్తిచేసే బాధ్యత కూడా నాదే అన్నారు. అందరూ హస్తం గుర్తుకి ఓటువేసి గెలిపించాలని అన్నారు. గ్రామ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పిలాయిపాల్లి ధర్మారెడ్డి కాల్వకు వేముల వీరేశం తీసుకొచ్చిన నిధులతో చేసింది తప్ప ఇప్పుడున్న ఎమ్మెల్యే చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందుతాయని తెలిపారు. అనంతరం నిదాన్‌పల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడి ఉదయ్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తాటి పాముల శేకర్ గౌడ్, నాయకులు పున్నా రమేష్, పూన్న జగన్మోహన్, రాపోలు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# బీఎడ్ ప్రత్యేక రౌండ్ లో భాగంగా 2604 సీట్లు కేటాయింపు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** బీఎడ్ కోర్సులో కేటాయించిన సీట్ల వివరాలను టీఎస్ సెట్ కన్వీనర్ ప్రొ. పి రమేష్ బాబు మంగళవారం వెల్లడించారు . ప్రత్యేక రౌండ్ లోభాగంగా కన్వీనర్ కోటా కింద 6,419 సీట్లకు గాను 3,988 అభ్యర్థులు వెబ్ ఆప్షన్ ద్వారా అప్లై చేసుకున్నారు. ఇందులో లో 2604 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు . సీట్లు పొందిన అభ్యర్థులు నిర్దేశించిన ఫీజును చెల్లించి బుదవారం నుండి ఈ నెల 17 వరకు ఆయా కళాశాలలో రిపోర్ట్ చేయాలని సూచించారు .